క్లుప్తంగా

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో వల్లపు సైదులు, ఎడ్ల భిక్షం, అంబటి మల్లయ్య, నోముల సత్తయ్య ఉన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్య, గుడిపల్లి మధుసూదన్‌రెడ్డి, కె.సత్యనారాయణ, బొల్లం వెంకన్న, వేములకొండ వెంకన్న, బొల్లం సైదులు, మద్ది సోమయ్య, ఎం.శంకర్, నాగయ్య, నాగరాజు, బి.శంకర్, మహేష్, గంగరాజు, శివరాం, ఎం.సైదులు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లోకి వైస్ ఎంపీపీ

సూర్యాపేట : ఆత్మకూర్ (ఎస్) వైస్ ఎంపీపీ నేరెళ్ల వెంకన్న శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. కాగా ఇటీవల ఆయన బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. అయితే శుక్రవారం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ సమక్షంలో పార్టీ పట్టణ కార్యాలయంలో మళ్లీ బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు పీపీఆర్ టీకాలు

అర్వపల్లి : జీవాలకు ప్రభుత్వం ఉచితంగా అందించే టీకాలను పెంపకందారులు తప్పనిసరిగా వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్ కోరారు. మండల పరిధిలోని వేల్పుచెర్ల, కాసర్లపహడ్ గ్రామాల్లో శుక్రవారం గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వీఎల్‌ఓ కేఎస్‌ఎస్. పద్మ, సిబ్బంది యాకయ్య, యాదగిరి, పెంపకందారులు మంచాల ఓదేలు, కె.వెంకన్న, వీరయ్య, బొల్లం యాదగిరి పాల్గొన్నారు.

ఎంఈఓకు సన్మానం



ఎంఈఓను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల జెడ్పీ హెచ్‌ఎస్ హెచ్‌ఎంగా పనిచేస్తూ జాజిరెడ్డిగూడెం హెచ్‌ఎంగా బదిలీపై వెళ్లిన ఎంఈఓ బాలునాయక్‌ను శుక్రవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవర్ధన్‌రెడ్డి, భాస్కర్, పూలన్, సూర్య, లక్ష్మణ్, శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, మంగ, శ్రీనివాస్, సైదులు పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిక

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శుక్రవారం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జానయ్య వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, గణేష్, లచ్చిరాం, దేవులా తదితరులు పాల్గొన్నారు.

మిట్స్ కళాశాలలో ఫ్రెషర్స్ డే



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

చిలుకూరు : మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్, బీ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. వేడుకల్లో విద్యార్థులు చేసిన డ్యాన్స్ ఆకట్టుకుంది. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి, వైస్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి, ప్రి న్సిపాల్ ఉమామహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, ఫార్మసీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ భద్రంరాజు రాము, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

అర్వపల్లి : రైతులు ధాన్యంలో 17శాతం లోపు తేమ ఉండేలా చూసుకొని కేంద్రాలకు తీసుకురావాలని తిమ్మాపురం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నేరెళ్ల సత్యం కోరారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మాపురం, జ్యోతులనగర్, కుంచమర్తి గ్రామాల్లో పీఏసీఎస్, సెర్ప్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకన్న, మంగదుడ్ల సత్యనారాయణ, నర్సింహ, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఓటు.. వజ్రాయుధం

నేరేడుచర్ల : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ఓటును సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అరవింద డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటు హక్కుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి.సైదిరెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, వైస్ ప్రెసిడెంట్ సూర్యనారాయణరెడ్డి, కళాశాల లెక్చరర్లు ప్రభాకర్, శ్రీనివాస్, లింగారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల దాఖలు

- సూర్యాపేటలో చివరిరోజు 35మంది నామినేషన్
- తుంగతుర్తిలో 20 మంది

భానుపురి : సూర్యాపేట అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. చివరిరోజు భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా సంకినేని వెంకటేశ్వర్‌రావు, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా పటేల్ రమేష్‌రెడ్డితో సహా 35 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సూర్యాపేట ఆర్వో కె.వీరబ్రహ్మచారికి అందించారు. నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైనప్పటి నుంచి ముగిసే వరకు మొత్తంగా 42 మంది అభ్యర్థులు 81 సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించినట్లు ఆర్వో వీరబ్రహ్మచారి తెలిపారు.

జనరల్ అబ్జర్వర్ పరిశీలన..

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బాల్‌కిషన్‌ముండా శుక్రవారం సూర్యాపేట ఆర్వో కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ, రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తంచేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం, ఏఆర్వో, సూర్యాపేట తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, పెన్‌పహాడ్, ఆత్మకూర్ (ఎస్), చివ్వెంల తహసీల్దార్లు మహేందర్‌రెడ్డి, కృష్ణయ్య, రంగారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తుంగతుర్తి అసెంబ్లీ స్థానానికి శుక్రవారం 20 మంది అభ్యర్థులు 21 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. తుంగతుర్తిలో మొత్తం 33 మంది అభ్యర్థులు 48 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. కోతి ఇందిర (తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా), పందిరి కృష్ణ (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), అరవింద్ కుమార్ (ఇండిపెండెంట్), గాదరి కిషోర్‌కుమార్ (బీఆర్‌ఎస్), భాషపంగు భాస్కర్ (ఇండిపెండెంట్), రెడ్డిమల్ల సుజాత (ఇండిపెండెంట్), ఇటిక్యాల చిరంజీవి (ఇండిపెండెంట్), దాసరి బాలస్వామి (ధర్మ సమాజ్ పార్టీ), జి.నరేష్ (ధర్మ సమాజ్ పార్టీ), మందుల సామేల్ (కాంగ్రెస్), జ్ఞానసుందర్ (ఇండిపెండెంట్), కడియం రామచంద్రయ్య (బీజేపీ), నక్కల సురేందర్ (ఇండిపెండెంట్), చాగంటి రాములు (ఇండిపెండెంట్), రవిప్రసాద్ (ఇండిపెండెంట్), బొడ్డు కిరణ్ (బీఎస్పీ), ఇటికాల సత్తయ్య (దళిత బహుజన పార్టీ), ఈదుల వీర పాపయ్య (ఎంసీపీఐ యూనైటెడ్), జి.సంజీవ (ఇండిపెండెంట్), కూరం లింగయ్య (తెలుగు దేశం) నామినేషన్లు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు యాదగిరిరెడ్డి, రమణారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో నామినేషన్ వేస్తున్న ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పటేల్ రమేష్‌రెడ్డి



సూర్యాపేటలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న పటేల్ లావణ్య



తుంగతుర్తిలో ఆర్వోకు నామినేషన్ పత్రాలు ఇస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి జ్ఞానసుందర్



తుంగతుర్తిలో నామినేషన్ వేస్తున్న తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి ఇందిర



తుంగతుర్తిలో నామినేషన్ వేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి చాగంటి రాములు

వికాస తరంగిణి సేవలు అభినందనీయం



మాట్లాడుతున్న వ్యాపారవేత్తలు

భానుపురి : వికాస తరంగిణి కార్యకర్తల సేవలు అభినందనీయమని ప్రముఖ వ్యాపారవేత్తలు మీలా మహదేవ్, మొరిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శ్రీచిన్న జీయర్‌స్వామి పుట్టిన రోజు వేడుకలు, దీపావళి పండుగను పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని 800 మంది బీదలను గుర్తించి వారికి శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిజమైన బీదలను గుర్తించి ప్రతి సంవత్సరం దీపావళి పండుగకు వస్త్రాలు అందజేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి నిర్వాహకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, మురళీధరాచార్యులు, అనంతుల దయాకర్, గజ్జల రవీందర్, బజ్జూరి కృష్ణయ్య, మల్లికార్జున్, మంజుల, వనజ, హైమావతి, అరుణ, పద్మ, విజయలక్ష్మి, పల్లవి, రజిత, శ్యామల, శోభ, రమాదేవి, సుభాషిని, మాధవి, వికాస తరంగిణి కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీల అమలు

- తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి సామేల్



మాట్లాడుతున్న మందుల సామేల్

తుంగతుర్తి : కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గకేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం నిర్వహించిన భారీ ర్యాలీలో మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే దళిత, పేద వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మాదిగలకు ఎలాంటి మంత్రి పదవులు లేవని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు. ఎన్నికల ముందు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి, దళితుడిని సీఎం చేస్తామని చెప్పిన హామీలను తుంగలో తొక్కారని ఆరోపించారు. దళితబంధు కమీషన్ల బంధుగా మారిందన్నారు. తనను నియోజకవర్గ ప్రజలు అక్కున చేర్చుకొని గెలిపించాలని కోరారు. నామినేషన్ వేయడానికి వస్తున్న మందుల సామేల్‌కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అంతకుముందు అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో బీఫాంకు పూజలు చేయించారు. అనంతరం నామినేషన్ కార్యక్రమానికి వెళ్లారు. కార్యక్రమంలో శ్యామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అడ్వకేట్ యుగేందర్, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పాల్వాయి నాగేష్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై శిక్షణ



పెన్‌పహాడ్ : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎంఈఓ నకిరేకంటి రవి



అర్వపల్లి : రైతువేదికలో ఓపీఓలకు శిక్షణ ఇస్తున్న ఎంఈఓ బాలునాయక్

పెన్‌పహాడ్ : ఎన్నికల నిర్వహణలో సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఓపీఓలకు నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్‌లు మధుసూదన్‌రెడ్డి, నల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ఎన్నికల నిర్వహణను ఓపీఓలు సక్రమంగా చేపట్టాలని ఎంఈఓ బి.బాలునాయక్ కోరారు. ఎన్నికల విధులు నిర్వహించే ఓపీఓలకు శుక్రవారం రామన్నగూడెంలోని రైతువేదికలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగారం, జాజిరెడ్డిగూడెం మండలాల ఓపీఓలకు ఎన్నికల విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై తెలియజేశారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ పగిళ్ల సైదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీటీ రహదారులకు నోచుకోని తండాలు

- రోడ్లు సరిగాలేక ఇబ్బందులు పడుతున్న గిరిజనులు

మద్దిరాల : మండలంలోని పలు తండాలకు వెళ్లే లింక్ రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మట్టి రోడ్లు తారుగా ఎప్పుడు మారుతాయోనని, గుంతలమయంగా మారిన దారుల్లో ప్రయాణించలేక అవస్థలు పడుతున్నామని ఆయా గ్రామాలవాసులు వాపోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నా అధ్వానంగా ఉన్న దారులు మాత్రం మారడంలేదని అంటున్నారు.

బీటీ రోడ్లకు నోచుకోక..

ప్రభుత్వం మండలంలోని కొన్ని గ్రామాలకు వెళ్లే లింక్‌రోడ్లను బీటీలుగా మార్చాలని నిర్ణయించింది. మండల కేంద్రం నుంచి లష్కర్ తండా, చిన్ననెమిల గ్రామం నుంచి షేట్‌రాం తండా, గుట్టకాడి తండాకు, అదే విధంగా మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి ప్రభుత్వం బీటీరోడ్డును కేటాయించింది. కానీ పనులు మాత్రం ఇంకా ప్రారంభంకాలేదు. కొన్ని తండాలకైతే దారులు సరిగాలేకున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

తండాలన్నింటికీ మట్టిరోడ్లే..

కుక్కడం ఆవాసం రాజగానితండాకు వెళ్లే మట్టిదారి అధ్వానంగా ఉండడంతో ఆ తండావాసులు ఆవేదన చెందుతున్నారు. వర్షం వచ్చిందంటే దారి బురదమయంగా మారుతుండడంతో గిరిజనులు ఎటూ ప్రయాణించలేక అవస్థలు పడుతున్నారు. మద్దిరాల మండలంలోని గ్రామ పంచాయతీల నుంచి తండాలకు వెళ్లే రహదారులన్నీ చాలా వరకు మట్టిరోడ్లే ఉన్నాయి. కొన్ని తండాలకు ఇటీవల రోడ్లను మంజూరు చేసినప్పటికీ పనులు ఇంకా చేపట్టలేదు. ఈలోగా ఎన్నికల కోడ్ వచ్చింది. ఈ మట్టిరోడ్ల కారణంగా నానా అవస్థలు పడుతున్నామని, అధికారులు స్పందించి మట్టి రోడ్లను బీటీలుగా మార్చాలని ఆయా గ్రామాలు, తండాల ప్రజలు కోరుతున్నారు.



రాజగానితండా నుంచి కుక్కడం వెళ్లే మట్టిరోడ్డు

వర్షాకాలంలో మరింత ఇబ్బంది



వర్షాకాలంలో ఈ మట్టిరోడ్ల గుండా వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. ద్విచక్రవాహనంపై వెళ్లాలంటే జారి పడతామని భయంగా ఉంటుంది. ఏళ్ల తరబడి మట్టిరోడ్లతో అవస్థలు తప్పడం లేదు. రోడ్లు సరిగాలేక పోవడంతో కొన్ని తండాలకు ఆటోలు కూడా రావడం లేదు. దీంతో అత్యవసర సమయాల్లో నానా కష్టాలు పడాల్సి వస్తోంది.

– లకావత్ తరుణ్, రాజగానితండా

రవాణా సౌకర్యంతోనే అభివృద్ధి



తండాలకు రవాణా సౌకర్యం బాగున్నప్పుడే అభివృద్ధి నెలకొంటుంది. రోడ్లు బాగుంటేనే రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. ప్రస్తుతం పలు తండాలకు రోడ్లు సరిగా లేక ప్రజలకు మెరుగైన వైద్యం, విద్య, ఇతర సౌకర్యాలు సమకూరడం లేదు. అధికారులు స్పందించి తండాల మట్టి రోడ్లను తారురోడ్లుగా మార్చాలి.

– లాకావత్ శ్రీను, రాజనాయక్‌తండా

పాఠశాలలో దీపావళి వేడుకలు



జయ పాఠశాలలో దీపాలు వెలిగిస్తున్న విద్యార్థులు



వెలుగుతున్న దీపాలు

సూర్యాపేటటౌన్ : దీపావళి పండుగను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో దీపావళి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు స్కూల్ ఆవరణలో ముగ్గులు వేసి దీపాలు వెలిగించారు.

బీజేపీ కుక్కడం అధ్యక్షుడిగా చామకూరి లింగయ్య

మద్దిరాల : మండల పరిధిలోని కుక్కడంలో బీజేపీ గ్రామ కమిటీని పార్టీ మండల అధ్యక్షుడు భూతం సాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చామకూరి లింగయ్య, ఉపాధ్యక్షుడిగా పులు గుజ్జ రాజు, ప్రధాన కార్యదర్శిగా బొమ్మెర రవి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జలగం అచ్చయ్యగౌడ్, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు చామకూరి బుచ్చయ్య, నాయకులు బీసు పెద్ద వీరన్న, బీసు చిన్న వీరన్న, బొమ్మెర వెంకన్న, బింగి సోమయ్య, మర్రి పెద్ద ఉప్పలయ్య, మర్రి చిన్న ఉప్పలయ్య, పులుగుజ్జ బుచ్చిరాములు, యాకేష్, కృష్ణ, నర్సయ్య, భిక్షం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే పథకాల అమలు సాధ్యం



శాలిగౌరారం మండలం పెర్కకొండారంలో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషోర్

శాలిగౌరారం : రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమవుతుందని తుంగతుర్తి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శాలిగౌరారం మండలంలోని మాధారంకలాన్, ఇటుకులపహాడ్, పెర్కకొండారం, ఊట్కూరు, ఆకారం, వల్లాల గ్రామాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ అధికారంలో ఉంటేనే అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. ప్రజా సంక్షేమ పథకాల అమలుతో దేశానికే తెలంగాణ ఆదర్శంగా మారిందన్నారు. అభివృద్ధిని పట్టించుకోని గత పాలకులు ఎన్నికల సమయంలో వచ్చి చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనను మరోసారి గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రణీల, వైస్‌ఎంపీపీ కందుల అనితారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ తాళ్లూరి మురళి, వైస్‌చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ గుండా శ్రీనివాసులు, జిల్లాకమిటీ సభ్యులు జేరిపోతుల చంద్రమౌళి, వ్యవసాయ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ గుజిలాల్ శేఖర్‌బాబు, నాయకులు నూక కిరణ్‌యాదవ్, చాడ హతీష్‌రెడ్డి, నూక సత్తయ్య, గంట శంకర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కిషోర్‌తోనే తుంగతుర్తి అభివృద్ధి

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గాన్ని గాదరి కిషోర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌కు మద్దతుగా మూడో సెట్ నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు. స్థిరత్వం గల పార్టీ బీఆర్‌ఎస్ అని తెలిపారు. అస్థిరత్వం గల పార్టీలను నమ్మకూడదని అన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మరోసారి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రైతు బంధు సమితి జిల్లా కోర్డినేటర్ ఎస్ఏ.రజాక్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్, శ్రీరాముల అయోధ్య, మద్దిరాల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సర్వయ్య, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, భిక్షం, వెంకన్న, రవికుమార్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిషోర్‌ను గెలిపించాలి

అర్వపల్లి : తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషోర్‌ను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పర్సాయపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల గ్రంథాలయ అభివృద్ధి చైర్మన్ పందిరి యుగంధర్, గ్రామ అధ్యక్షుడు కొప్పుల భరత్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మిర్యాల వెంకన్న, పి.సుధాకర్, కొప్పు కృష్ణ, చింతల లింగయ్య, మహంకాళి, సైదులు, కె.రాములు, కె.వెంకన్న, చిట్టిబాబు, బిక్కు, సైదా, లింగస్వామి, నెహ్రూ, వీరేందర్, వెంకటేష్, శ్రీను, నవీన్, రాజేందర్, బద్రు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి



అర్వపల్లి : పర్సాయపల్లిలో ఎమ్మెల్యే కిషోర్‌ను గెలిపించాలని ప్రచారం చేస్తున్న నాయకులు

మెట్రో నగరాలకు దీటుగా అభివృద్ధి

సూర్యాపేట : మెట్రో నగరాలకు దీటుగా సూర్యాపేటను అభివృద్ధి చేస్తున్న ఘనత జగదీష్ రెడ్డిదే అని సూర్యాపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సతీమణి సునీత అన్నారు. సూర్యాపేటలోని 18వ వార్డులో శుక్రవారం ఆమె ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ తిరుగుతు బీఆర్‌ఎస్ మేనిఫెస్టో వివరించారు. తెలంగాణ ఏర్పడక ముందు, ఇప్పుడు సూర్యాపేట ఎలా ఉందో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. నాడు కరువుతో తల్లడిల్లిన సూర్యాపేట నేడు సాగునీరు, ఉచిత కరెంట్, రైతుబంధు పథకాలతో ధాన్యాగారంగా విరజిల్లుతుందన్నారు. కాళేశ్వరం, మూసీ నీటితో ఈ ప్రాంతం సస్యశ్యామలం అయ్యిందన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి హ్యాట్రిక్ సాధించి మళ్లీ అభివృద్ధి పరుగులు పెట్టిస్తారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని తెలిపారు. సూర్యాపేటలో మెడికల్ కాలేజ్, ట్యాంక్ బండ్, స్పోర్ట్స్ స్కూల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, భానుపురి భారతి ఏర్పాటు అభివృద్ధికి నిదర్శనమన్నారు.



ప్రచారం చేస్తున్న మంత్రి సతీమణి సునీత

కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్ల కొరత

- ఒక్కో ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఒకటే ప్యాడీ క్లీనర్
- ధాన్యాన్ని శుభ్రం చేసేందుకు క్లీనర్ల కోసం రైతుల నిరీక్షణ
- గత్యంతరం లేక ట్రాక్టర్ ఫ్యాన్‌లను ఆశ్రయిస్తున్న అన్నదాతలు

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్ల కొరత నెలకొంది. దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తుంగతుర్తి మండలంలో 16 ఐకేపీ కేంద్రాలు, రెండు పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనింగ్ చేసేందుకు ప్రతి కేంద్రానికి ఒక ప్యాడీ క్లీనర్ యంత్రాన్ని అందించారు. ఐకేపీ కేంద్రాలకు ధాన్యం అధికంగా రావడం, ఒకటే ప్యాడీ క్లీనర్ ఉండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో ప్యాడీ క్లీనర్ రోజుకు 100 నుంచి 150 బస్తాల వరకు మాత్రమే ధాన్యాన్ని శుభ్రం చేస్తుంది. అది కూడా పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా ఉంటేనే. ధాన్యాన్ని త్వరగా క్లీన్ చేయాలనే ఉద్దేశంతో కొంత మంది రైతులు విధిలేని పరిస్థితుల్లో ట్రాక్టర్లకు ఏర్పాటు చేసిన గాలిపంకాలను ఆశ్రయిస్తున్నారు. గాలిపంకాల వద్ద ధాన్యాన్ని శుభ్రం చేయిస్తే వారు గంటకు రూ.700 నుంచి రూ.800 వసూలు చేస్తున్నారు. ప్యాడీ క్లీనర్ ద్వారా ధాన్యాన్ని శుభ్రం చేస్తే ముగ్గురు కూలీలు అవసరం ఉంటుంది. కానీ గాలిపంకాల వద్ద ధాన్యాన్ని శుభ్రం చేయిస్తే 5 నుంచి ఆరుగురు కూలీల అవసరం ఉంటుంది. దీంతో రైతులపై ఆర్థిక భారం పడుతుంది. ఐకేపీలకు ఎక్కువ ధాన్యం రావడంతో ప్యాడీ క్లినింగ్ చేయడం ఇబ్బందిగా మారిందని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు అదనంగా మరో ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.



కొత్తగూడెం ఐకేపీలో ట్రాక్టర్ పంకాతో వడ్లు పడుతున్న రైతులు

అదనంగా ఏర్పాటు చేయాలి



ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అదనంగా ప్యాడీ క్లీనర్లను ఏర్పాటు చేయాలి. ప్యాడీ క్లీనర్ల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు ప్రైవేటుగా ట్రాక్టర్ ఫ్యాన్ వద్ద గంటకు రూ.700 చొప్పున చెల్లించి వడ్లను శుభ్రం చేయించుకుంటున్నారు. ప్రభుత్వం ఐకేపీల్లో అదనపు ప్యాడీ క్లీనర్లను ఏర్పాటు చేసి రైతుల సమస్య పరిష్కరించాలి.

– తొట్ల ఉపేందర్, కొత్తగూడెం, రైతు

ఎస్టీయూ నూతన కార్యవర్గాల ఎన్నిక

చిలుకూరు : ఎస్టీయూ (రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం) చిలుకూరు మండల నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వరుసగా రెండోసారి యలగొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సురగాని లింగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొండా వెంకయ్య, రామినేని వీరస్వామి, గుండు ఆదినారాయణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎస్టీయూ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బంధం వెంకటేశ్వర్లు, ఓరుగంటి నాగేశ్వరరావు, ఎన్నికల అధికారి సిరికొండ ఉపేందర్, ఉపాధ్యాయ సంఘం సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలో ఎస్టీయూ (రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం) సమావేశాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.భద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మద్దూరి వెంకటరెడ్డి, జిల్లా కౌన్సిలర్‌గా భూక్యా చందూలాల్, ఆర్థిక కార్యదర్శిగా పాయల నాగార్జున, అదనపు ప్రధాన కార్యదర్శిగా వెంకటాచారి, గౌరవ అధ్యక్షుడిగా శోభన్‌బాబుతో పాటు మరో 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

గరిడేపల్లి : ఉపాధి హామీ పనుల కల్పనలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీఆర్‌డీఓ సుందరి కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 13వ విడత సామాజిక తనిఖీలో ఆయన మాట్లాడారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరిధిలో జరిగిన పనులపై సోషల్ ఆడిట్ బృందం సామాజిక తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఓపెన్ ఫోరం నిర్వహించి నివేదికలు బహిర్గతం చేసినట్లు తెలియజేశారు. గరిడేపల్లి మండల వ్యాప్తంగా 10 కోట్ల 84 లక్షల 42462లు నిధులతో 3015 పనులను చేపట్టగా.. రూ.9,39,57,461లు కూలీలకు వేతనాలకు చెల్లించినట్లు పేర్కొన్నారు. రూ.1,44,85,000 మెటీరియల్ కింద చెల్లించినట్లు చెప్పారు.